షాపూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రి భవనం



ఆస్పత్రి పక్కనే డంపింగ్

- దుర్గంధం, దుర్వాసన తట్టుకోలేకపోతున్న రోగులు
- ఆగ్రహం వ్యక్తం రోగుల బంధువులు



ప్రభుత్వ ఆస్పత్రిని ఆనుకునే చెత్త డంపింగ్

రంగారెడ్డినగర్: రోగులకు చికిత్సను అందించే ఆస్పత్రి చెంతనే ఇళ్ల వ్యర్థాల డంపింగ్ పాయింట్ ఉండటంతో తీవ్ర అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోంది. దీంతో రోగులకు చికిత్స మాట అటుంచి దుర్వాసనలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. షాపూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి ఆనుకుని ఉన్న స్థలంలో కొన్ని నెలలుగా జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను డంప్ చేస్తున్నారు. దీంతో రోజుల తరబడి చెత్త పేరుకపోయి దుర్గంధం వ్యాపిస్తోంది. దీనికి తోడు ప్రభుత్వ ఆస్పత్రి గోడకు ఆనుకునే కొందరు మూత్ర విసర్జన చేస్తున్నారు. పలుమార్లు ఈ విషయమై ఆస్పత్రి వర్గాలు సర్కిల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా డంపింగ్ పాయింట్‌ను మాత్రం మార్చకపోవడం గమనార్హం.

అటకెక్కిన ఆస్పత్రి అదనపు గదుల నిర్మాణం..

షాపూర్‌నగర్ ప్రభుత్వం ఆస్పత్రి నిత్యం రోగులతో రద్దీగా ఉంటుంది. అంతే కాకుండా గర్భిణులకు ప్రసవాలు, చిన్నపాటి ఆపరేషన్‌లు నిర్వహిస్తుంటారు. అయితే రోగులకు తగ్గ వసతి లేకపోవడంతో గతంలో గర్భిణులను ఆస్పత్రి ఆవరణలో కింద పడుకోబెట్టిన ఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డికి పలు ఫిర్యాదులు అందడంతో ఆస్పత్రిని ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలంలో 30 పడకల ఆస్పత్రి భవన నిర్మాణానికి కేటాయించారు. అయితే ఆ తరువాత ఈ విషయాన్ని అధికారులు పట్టించుకోక పోవడంతో ప్రస్తుతం చెత్త డంపింగ్ పాయింట్‌గా మారింది. భవిష్యత్‌లో రోగుల తాకిడిని దృష్టిలో ఉంచుకుని ఖాళీ స్థలంలో ఆస్పత్రి అదనపు భవనాన్ని నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

'హిందుత్వం' మతం కాదు

జీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

రాయదుర్గం: హిందుత్వం అనేది ఒక మతం కాదని, దేశంలోని కొన్ని వర్గాలను కలిపే ఒక వారధి అని బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. రాయదుర్గంలోని విస్పర్‌వ్యాలీలో ఆదివారం అల్పాహార సమావేశంలో ఆయన పాల్గొని స్థానికులతో మాట్లాడారు అనంతరం మాట్లాడుతూ.. హిందుత్వం కోసం ఒక్కొక్కరు ఒక్కొక్కటి చెప్తారని అవేమీ సరికావని, ఆర్‌ఎస్‌ఎస్, వీహెచ్‌పీ చెప్పేవే సరైనవన్నారు. రామమందిర నిర్మాణం కోట్లాది మంది భారతీయుల కల అని పేర్కొన్నారు. ఆ కలను ప్రధాని నరేంద్రమోదీ సాకారం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ మందిర నిర్మాణానికి దేశంలోని కోట్లాది మంది ప్రజలు తమ వంతుగా విరాళాలు అందించారన్నారు. ధనిక, పేద పట్టణం, గ్రామం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఈ మహత్తర ఘట్టంలో పాలుపంచుకున్నారన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న భక్తులు ఆ శ్రీరామచంద్రుడి దర్శనం కోసం వెల్లువలా తరలి వెళ్తున్నారన్నారు. ప్రధాని ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. తెలంగాణ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, జాతీయ స్థాయిలో స్థిరమైన ప్రభుత్వం ఉంటే ధృఢమైన నిర్ణయాలు తీసుకుంటారనేందుకు బీజేపీ పరిపాలన నిదర్శనమన్నారు. రాష్ట్రంలో అత్యధిక లోక్‌సభ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. చేవెళ్లలో ప్రతి ఒక్కరూ బీజేపీకి ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

వాల్ రైటింగ్స్, పోస్టర్ల తొలగింపు

శేరిలింగంపల్లి: సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో రోడ్లపై ఉన్న రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్స్, వాల్ రైటింగ్‌ను జీహెచ్‌ఎంసీ సిబ్బంది తొలగిస్తున్నారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, భారతీనగర్ డివిజన్ల పరిధిలోని రోడ్లపై ఉన్న కటౌట్స్, వాల్ పోస్టర్స్, వాల్ రైటింగ్‌లను తొలగించే పనుల్లో శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. శనివారం సాయంత్రం నుంచే వాటిని తొలగించే పనులు చేపట్టినట్లు శానిటరీ సూపర్‌వైజర్ జలంధర్‌రెడ్డి తెలిపారు. అధికారుల ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలోని 7 ప్రదేశాల్లో వాల్ రైటింగ్స్, 43 పోస్టర్స్, 11 ప్రదేశాల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లు, 7 ప్రదేశాల్లో తోరణాలను తొలగించినట్లు వివరించారు. సోమవారం వరకు పూర్తికి తొలగిస్తామని ప్రకటించారు.

నిట్- పాట్నాకు విద్యార్థుల పర్యటన

రాయదుర్గం: యువ సంఘం ఫేజ్-4 కార్యక్రమంలో భాగంగా తెలంగాణ నుంచి బిహార్‌కు విద్యార్థులు ఆదివారం పయనమయ్యారు. మంగళవారం నుంచి ఈనెల 23 వరకు బిహార్‌లో విద్యార్థులు పర్యటించనున్నారు. బీహార్‌లోని నిట్-పాట్నా, హెచ్‌సీయూ ఈ కార్యక్రమానికి సమన్వయం చేస్తారు. ఈ యాత్రలో తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి 45 మంది విద్యార్థులు, హెచ్‌సీయూ నుంచి ఇద్దరు ఫ్యాకల్టీ ప్రతినిధులు డాక్టర్ వంశీ, డాక్టర్ నరేష్, ఇద్దరు సహాయక సిబ్బంది శ్రీశైలం, రాజేష్ పాల్గొంటున్నారు. ఆదివారం హెచ్‌సీయూ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ బీజే రావు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు.

'పేస్ యూరాలజీ కాన్‌క్లేవ్ - 2024'

మాదాపూర్: రోగులకు చికిత్స అందించడంలో అత్యున్నత నాణ్యత, సాంకేతిక పరిజ్ఞానంతో సేవలను పేస్ హస్పిటల్స్ అందిస్తున్నాయని ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ విశ్వంబర్‌నాథ్ తెలిపారు. మాదాపూర్‌లోని ఆవాస హోటల్‌లో పేస్ యూరాలజీ కాన్‌క్లేవ్-2024ను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. వైద్యరంగంలో ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకోవాలన్నారు. అధునాతన సంక్లిష్టమైన మూత్ర పిండాల శస్త్రచికిత్స విధానాలు, రోబోటిక్స్, లాపరోస్కోపిక్ యూరాలజీ, కిడ్నీస్టోన్స్ కోసం మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ, కిడ్నీ చికిత్సలోని వివిధ సవాళ్లకు సంబంధించిన ఆయా రంగాల్లోని ప్రముఖ నిపుణులు వారి సూచనలు, సలహాలను అందించారు. ఎబీఓ, అనుకూలత, పీడియాట్రిక్ ట్రాన్స్‌ప్లాంటేషన్, రేడియోలాజికల్ ఇంటర్వెన్షన్‌లతో సహ మూత్ర పిండాల మార్పిడి శస్త్రచికిత్సలపై అవగాహన కల్పించారు. డాక్టర్ సుజాత, డాక్టర్ శ్యామ్‌వర్మ, డాక్టర్ సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులు, కుంటల పరిరక్షణే ధ్యేయం

19 చెరువులు, కుంటల రక్షణకు ఇన్‌చార్జి, కేర్ టేకర్ల నియామకం



గాజులరామారం బంధం చెరువులో మట్టితో నింపుతున్న దృశ్యం

కుత్బుల్లాపూర్: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలను పరిరక్షించేందుకు జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఉత్తర్వుల మేరకు కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల ఉప కమిషన్లు నరసింహ, మల్లారెడ్డి 19 చెరువులు, కుంటల రక్షణకు ఇన్‌చార్జ్‌లు, కేర్ టేకర్లను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో అక్రమ నిర్మాణాలు చోటుచేసుకోకుండా ఇన్‌చార్జ్‌లు రక్షణ చర్యలు చేపట్టనున్నారు.

◆ **కమిటీల ద్వారా నిరంతరం పర్యవేక్షణ..**

ఆయా చెరువులు, కుంటలకు ఇన్‌చార్జ్‌లుగా నియమితులైన అధికారులు బస్తీలవాసులతో చెరువుల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేస్తారు. ఎవరైనా చెరువులు, కుంటలను అక్రమణలకు ప్రయత్నించినా, హద్దురాళ్లను తొలగించినా, మట్టితో నింపేందుకు యత్నించినా వెంటనే కమిటీల ద్వారా సమాచారం అందుకుని కబ్జా యత్నాలను అడ్డుకోవడంతో పాటు కబ్జారాయుళ్లపై చర్యలు తీసుకునేలా పకడ్బందీగా వ్యవహరించనున్నారు.

గాజులరామారం సర్కిల్ పరిధిలోని ఇన్‌చార్జ్, కేర్ టేకర్ల వివరాలు..

- ◆ గాజులరామారం ఓక్షిత ఎన్‌క్లేవ్ సమీపంలోని వడ్లకుంట చెరువు ఇన్‌చార్జ్‌గా టీపీఎస్ జేకే నరేష్ (9121240321), కేర్ టేకర్‌లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు జి.ఉమాపతి (8143646722), బి.నరేష్‌కుమార్(9398291138).
- ◆ మెట్‌కానిగూడలోని కలమన్న కుంట ఇన్‌చార్జ్‌గా టీపీఎస్ జేకే నరేష్ (9121240321), కేర్ టేకర్‌లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు పి.శ్రీనివాస్ (9396220122), ఎస్.సుమలత (7601043121).
- ◆ గాజులరామారం బాలాజీ లేఅవుట్‌లోని జగం బంధం కుంట చెరువు ఇన్‌చార్జ్‌గా టీపీఎస్ జేకే నరేష్ (9121240321), కేర్ టేకర్‌లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు కే.అమృతయ్య(9640802763), కే. అశోక్(9705575762).
- ◆ గాజులరామారం గాలిపోచమ్మ బస్తీలోని మద్దెల కుంట చెరువు ఇన్‌చార్జ్‌గా టీపీఎస్ జేకే నరేష్ (9121240321), కేర్ టేకర్‌లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎం.సత్యనారాయణ (9553320206), జి.లింగం (9177757534).
- ◆ లాన్‌సాబ్‌గూడ రామన్‌చెరువు ఇన్‌చార్జ్‌గా ఏఈ కె.కల్యాణ్ (7995077953), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు బి.వెంకటేష్(9849362691), ఎం.అరుణ్‌కుమార్ (9701818100).
- ◆ గాజులరామారం ఓక్షిత హిల్స్ వ్యూలోని చింతల చెరువు ఇన్‌చార్జ్‌గా ఏఈ కె.కల్యాణ్ (7995077953), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు బి.వినేష్ (9177177469), పి.ఆకాష్ (7416504171).
- ◆ గాజులరామారం బాలాజీ లేఅవుట్‌లోని బంధం చెరువు ఇన్‌చార్జ్‌గా ఏఈ కె.కల్యాణ్ (7995077953), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎం.వెంకటేష్(8519974663), టి.రవి(9848713181).
- ◆ గాజులరామారం ఆక్సిజన్ పార్కు సమీపంలోని బాగందాని కుంట ఇన్‌చార్జ్‌గా ఏఈ కె.కల్యాణ్ (7995077953), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు బొడ్డు శ్రీనివాస్(96038278979), బి.శ్రీనివాస్ (9154312479).
- ◆ సూరారం శ్రీరామ్‌నగర్‌లోని కొత్తకుంట చెరువు ఇన్‌చార్జ్‌గా టీపీఎస్ జి.సంగీతబాయి (9676801192), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎం.రాజేష్ (8801115228), ఈ.అనీల్ (9912758957).
- ◆ సూరారం ప్రధాన రోడ్డులోని లింగం చెరువు ఇన్‌చార్జ్‌గా టీపీఎస్ జి.సంగీతబాయి (9676801192), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఏ.సతీష్(9951235580), పి.రాజేష్ (7386813166).
- ◆ సూరారం విశ్వకర్మ కాలనీలోని పంతులు చెరువు ఇన్‌చార్జ్‌గా టీపీఎస్ జి.సంగీతబాయి (9676801192), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు కె.రాజేశ్వరరావు (9346347036), ఆర్.ప్రశాంత్‌రాజ్ (8801606589).
- ◆ సూరారం మల్లారెడ్డి ఆస్పత్రి పక్కన గల పెద్ద చెరువు ఇన్‌చార్జ్‌గా ఏఈ టి.సంపత్ (7995077961), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు కె.సోమయ్య (90105 25292), ఎం.రాజ్‌కుమార్ (8374530877).
- ◆ సూరారం విశ్వకర్మకాలనీలోని చిన్న బంధం చెరువు ఇన్‌చార్జ్‌గా ఏఈ టి.సంపత్ (7995077961), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు యు.సత్యనారాయణ (9550275634), టి.రమేష్ (9949244834).
- ◆ సూరారం విశ్వకర్మకాలనీలోని పెద్ద బంధం చెరువు ఇన్‌చార్జ్‌గా ఏఈ టి.సంపత్ (7995077961), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎస్.ప్రబాకర్ (8341412503), ఏ.ప్రభుకుమార్ (9346222041).
- ◆ సూరారం విశ్వకర్మకాలనీలోని మహబూబ్‌కుంట చెరువు ఇన్‌చార్జ్‌గా ఏఈ టి.సంపత్ (7995077961), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎస్.గణేష్ (8639502030), డి.మహేందర్ (9700149889).

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో..

- ◆ జీడిమెట్ల గ్రామంలోని వెన్నెలగడ్డ ఎన్నా చెరువు ఇన్‌చార్జ్‌గా ఏఈ సురేందర్ నాయక్ (7995077952), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎస్.జగదీష్ (85228 42289), బి.బాలపోచయ్య(94410 90589).
- ◆ జీడిమెట్ల గ్రామం ఆర్టీఏ కార్యాలయం సమీపంలోని అల్లం చెరువు ఇన్‌చార్జ్‌గా ఏఈ సురేందర్ నాయక్ (7995077952), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు పి.మురళి (9959851779), కే.రాజు (97011 85552).
- ◆ జీడిమెట్ల డివిజన్ సుభాష్‌నగర్ ఫాక్స్‌సాగర్ చెరువు ఇన్‌చార్జ్‌గా టీపీఎస్ ప్రభావతి (9154299727), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు సి.రాజు (9059585096), బి.శ్యామ్‌రావు (9676177007).

అసలు ఇన్‌చార్జ్‌ల బాధ్యతలేంటి?

- ◆ జంట సర్కిళ్ల పరిధిలోని చెరువుల ఇన్‌చార్జ్‌లుగా నియమితులైన అధికారులు,కేర్ టేకర్లు ప్రతిరోజు చెరువులు, కుంటలను సందర్శించి లేక్‌వైజ్ రిజిస్టర్‌ను నిర్వహించాల్సి ఉంటుంది. సైట్‌లో పరిస్థితిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడంతో పాటు ఏమైనా అక్రమణలు,వ్యర్థాలు, చెత్త, రసాయనాలు డంపింగ్ చేస్తున్నా, చెరువులో డ్రైనేజీ, రసాయనాలు తదితర విషయాలను ఉన్నతాధికారులకు నివేదించాలి.

దామర చెరువుపై హైకోర్టు కమిటీ నివేదిక..

- ◆ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో అక్రమణలకు గురైన చెరువులను హైకోర్టు నియమించిన కమిటీ సభ్యకులు పరిశీలించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ దామర చెరువును పరిశీలించిన డిప్యూటీ సొలిసిటిటర్ ప్రవీణ్‌కుమార్, రెవెన్యూ జీపీ శ్రీకాంత్‌రెడ్డిలతో కూడిన కమిటీ సభ్యులు దామర చెరువులో చోటు చేసుకున్న అక్రమణలను ఫొటోలతో సహా హైకోర్టుకు నివేదించారు.

మచ్చుకు కొన్ని ఆక్రమణలు..

- ◆ గాజులరామారం సర్వే నంబర్ 468లోని 12.20 ఎకరాల్లో విస్తరించి ఉన్న బంధం చెరువు 5 ఎకరాల మేర కబ్జాకు గురైంది. మిగిలిన చెరువును సైతం కబళించేందుకు కబ్జారాయుళ్లు ప్రయత్నిస్తున్నారు. శివసాయిహిల్స్ కాలనీకి ఆనుకుని చెరువు వైపు ఓ వ్యక్తి భవన నిర్మాణ వ్యర్థాలను చెరువులో డంప్ చేస్తున్నాడు. ఇప్పటికే అక్రమణలను పూడుకుపోయి రూపురేఖలు మారిపోయిన బంధం చెరువును పరిరక్షించకుంటే కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉంది.
- ◆ సూరారం కట్టమైసమ్మ సమీపంలోని లింగ చెరువును రాజీవ్‌గృహకల్పకు ఆనుకుని ఉన్న వైపు కొందరు వ్యక్తులు మట్టితో నింపుతున్నారు. ఇప్పటికే కలుషిత జలాలతో మురుగు కుంటగా మారిన చెరువు కబ్జాలతో మరింత కుచించుకుపోయే ఆస్కారముంది. ఇప్పికైనా అధికారులు స్పందించి కబ్జారాయుళ్లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నిత్యం ఆ ప్రాంతంలో రణగొణధ్వనులు.. పరిశ్రమ నుంచి వెలువడే కాలుష్యం వెలువడుతున్నా ఓ చెట్టు తన సహజత్వాన్ని కోల్పోలేదు. గులాబీ రంగులో కాగితం పూలు విరబూసి చూపరులను ఆకట్టుకుంటున్న ఈ చెట్టే నిదర్శనం. షాపూర్‌నగర్ ప్రధాన రోడ్డు నుంచి పైపులైన్ వెళ్లే రోడ్డులోని రంగా భుజంగ థియేటర్ వద్ద ఓ పరిశ్రమ ముందు ఉన్న చెట్టు చిత్రాన్ని 'సాక్షి'కెమెరా క్లిక్‌మనిపించింది. ప్రతి మార్చి నెలలో పూలు ఇలా విరబూసి కనువిందు చేస్తాయని స్థానికులు పేర్కొంటున్నారు.
– సుభాష్‌నగర్



కాగితం పూలు..
గులాబీ రంగులు

తహసీల్దార్ కార్యాలయంలో నీటి కటకట



ట్యాంకర్లలో నీటిని తెప్పించుకుంటున్న దృశ్యం



తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎండి పోతున్న మొక్కలు

సుభాష్‌నగర్: గాజులరామారంలోని కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో నీటి వసతి లేకపోవడంతో కార్యాలయానికి వచ్చేవారు సిబ్బంది తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఓ బిల్డర్ (దాత) సహకారంతో అధునాతన హంగులతో కార్యాలయం నిర్మించారు. కానీ బోరుబావి ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేస్తున్నారు. గ్రేటర్‌లోని అత్యధిక జనాభా కలిగిన కుత్బుల్లాపూర్‌లోని కార్యాలయానికి నిత్యం పదుల సంఖ్యలో వివిధ పనుల కార్యాలయానికి వస్తూ ఉంటారు. ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేసిన నీరు ఏమాత్రం సరిపోవడం లేదు. దీనికి తోడుగా కార్యాలయం ఆవరణలో చెట్లు ఎండిపోతున్నాయి. ఒకానొక విషయంలో నీరు లేకపోవడంతో మహిళా సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి బోరు బావి ఏర్పాటు చేసి నీటి ఎద్దడి తీర్చాలని కోరుతున్నాను.

ఎన్నికల కోడ్.. పోస్టర్ల తొలగింపు



గోడలపై రాజకీయ పార్టీల పోస్టర్లను తొలగిస్తున్న సిబ్బంది

కుత్బుల్లాపూర్: లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో రాజకీయ పక్షాలకు చెందిన ప్రచార ఫెక్సీలు, గోడ పత్రికలను సిబ్బంది తొలగిస్తున్నారు. నియోజకవర్గ ఎన్నికల రిటరిన్గ్ అధికారి పులి సైదులు ఆదేశానుసారం ఆదివారం ఎన్నికల సిబ్బంది కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలు, నిజాంపేట్ కార్పొరేషన్, కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలోని గోడలపై ఉన్న రాతలను చెరివేయడంతో పాటు పోస్టర్లు, ఫెక్సీలను తొలగించారు. ఎక్కడా ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు జరుగకుండా కఠిన చర్యలు చేపడుతున్నట్లు, అనుమతి లేనిదే ర్యాలీలు, సభలు నిర్వహించరాదని, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిందిగా రిటర్నింగ్ అధికారి సైదులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

రెవెన్యూ సీజీఎంగా ఎం.శ్రీధర్‌రెడ్డి



చింతల్: కుత్బుల్లాపూర్ వాటర్‌వర్క్స్ జీఎంగా పనిచేస్తున్న ఎం.శ్రీధర్‌రెడ్డి రెవెన్యూ సీజీఎంగా పదోన్నతి పొందారు. ఆగస్టు 2019లో అల్వాల్ నుం ఝుట కుత్బుల్లాపూర్‌కు వచ్చి అనేక ప్రాంతాలలో నీటి ఎద్దడిని అరికట్టారు. కాగా రెవెన్యూ సీజీఎంగా పదోన్నతి పొందిన శ్రీధర్‌రెడ్డి కుత్బుల్లాపూర్‌కు మరో జీఎం వచ్చే వరకు అదనంగా సీజీఎం బాధ్యతలు చేపట్టనున్నారు.

చెట్టును ఢీకొట్టడంతో యువకుడు మృతి

మరొకరికి గాయాలు

జీడిమెట్ల: ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టును ఢీకొట్టిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందగా మరొకరికి గాయాలైన ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్ భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన ముప్పిడి నరసింహ కుమారుడు గణేష్(28) శనివారం అర్ధరాత్రి సాయి తేజతో కలిసి యమహా (టీఎస్ 08 కేఏ 4448) బైక్‌పై చింతల్ నుండి షాపూర్‌నగర్ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో హెచ్ఎంటి దర్గా వద్ద బైక్ అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గణేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ వెనుక కూర్చున్న సాయి తేజకు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడి తండ్రి నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



గణేష్ (ఫైల్)

సంక్షేమ సంఘాలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



కుత్బుల్లాపూర్: సంక్షేమ సంఘాల కాలనీల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మేడ్చల్ జిల్లా బీజేపీ కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి అన్నారు. ఆదివారం జీడిమెట్ల డివిజన్ బీహెచ్‌ఈఎల్ విస్టా కాలనీలో పర్యటించిన ఆయన నూతన కమిటీ అధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డి, సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత అధికారులు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. స్థానిక నాయకులు వంశీకృష్ణ, శ్యామ్ సుందర్‌రావు, అమర్, ప్రియంక రావు, రామకృష్ణారెడ్డి, యుగేందర్, పరిశోధన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సంతోష్‌గౌడ్, సంతోష్, సాంబశివ రావు, మనోహర్, విష్ణు, ప్రసాద్‌రావు, శివరామకృష్ణ తదితరులు ఉన్నారు.

కారు దిగి హస్తం గూటికి!

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌కు షాక్!



మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న సుధీర్‌రెడ్డి, కృష్ణారెడ్డి

నిజాంపేట్: కుత్బుల్లాపూర్‌లో బీఆర్‌ఎస్ పార్టీకి భారీ షాక్! రోజురోజుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతోంది. నిన్నటి వరకు బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కాని ప్రస్తుతం ప్రజాప్రతినిధులు సైతం లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్‌లో చేరడం కుత్బుల్లాపూర్‌లో చర్చనీయాంశం అయ్యింది. కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలను హన్మంత్‌రెడ్డి చేరికలను వేగవంతం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. నిజాంపేట్ కార్పొరేషన్‌లో 33 వార్డులు ఉండగా అందులో 28 మంది కార్పొరేటర్లు బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన వారు ఉన్నారు. ఇక 5 మంది స్వతంత్ర కార్పొరేటర్లు ఉన్నారు.

◆ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అత్యధికంగా నిజాంపేట్ కార్పొరేషన్‌లోనే ఓటర్లు ఉన్నారు. దీంతో ఇక్కడ పూర్తి అధిపత్యం కనబరిచేందుకు కొలను హన్మంత్‌రెడ్డి, కొలను శ్రీనివాస్‌రెడ్డిలు తమ ప్రయత్నాలు ప్రారంభించారు. కేడర్‌ను పెంచుతూ ప్రజా సమస్యలను పరిష్కారించే దిశగా ఇక్కడ చర్యలు చేపట్టడంతో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరికలు జోరుగా జరుగుతున్నాయి.

మంత్రి సమక్షంలో చేరిన ప్రజాప్రతినిధులు, మాజీలు

◆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన బాచుపల్లి కార్పొరేటర్ కొలను వీరేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలను కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సుదీర్‌రెడ్డి, కొలను బాల్‌రెడ్డి, 18వ వార్డు బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాజేందర్‌లు కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కొలను హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ, కోఆపరేషన్,టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

◆ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీలో గెలిపించాలని మంత్రి నాయకులు, ప్రజాప్రతినిధులకు సూచించినట్లు పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్‌లో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలను రాజశేఖర్‌రెడ్డి, ధన్‌రాజ్, వెంకట్‌రెడ్డి, జిత్తు, సందీప్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

కొలను శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో 200 మంది చేరిక..

◆ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలను శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఇదిరమ్మ కాలనీ ఫేజ్-1కు చెందిన సుమారు 200 మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలు కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జ్ కొలను హన్మంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కారు దిగనున్న కార్పొరేటర్లు..?

◆ బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో కార్పొరేటర్లు డైలమాలో పడ్డారు. వచ్చే సంత్సరం నిజాంపేట్ కార్పొరేషన్‌కు జరిగే ఎన్నికల్లో టికెట్ హామీ లభిస్తే చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

◆ ఇప్పటికే పలువురు కార్పొరేటర్లు ఆ దిశగా ప్రయత్నాలు సైతం ప్రారంభించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు చేరితేనే ప్రయోజనం ఉంటుందని భావిస్తున్నారు. ఒకరిద్దరు కార్పొరేటర్లు బీజేపీలో చేరనున్నారని సమాచారం. ఏది ఏమైనా లోక్‌సభ ఎన్నికల ముందు జోరుగా జరుగుతున్న చేరికలతో కాంగ్రెస్ పార్టీకి మాత్రం బలం చేకురుతుందని అంచనా వేస్తున్నారు.